క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ ఎన్నికలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

మోతె : మండల పరిధిలోని రాంపురంతండాలో గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీని జిల్లా నాయకుడు రాంమాంజీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండ్ల రవిమాదిగ, ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గంట సైదులు, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడిగా ఇందిరాల శ్రీనుమాదిగ, ఎంఎస్పీ ఉపాధ్యక్షుడిగా గంట నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా గంట వీరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బైరపంగు విజయ్‌కుమార్, బొర్ర సునీల్‌కుమార్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్నమాదిగ, మండల ఉపాధ్యక్షుడు దైద శ్రవన్, యాతాకుల ప్రభాకర్, గంట వీరబాబు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

31న మంద కృష్ణమాదిగ రాక



సమావేశంలో నినాదాలు చేస్తున్న నేతలు

చిలుకూరు : వికలాంగుల సమస్యలను పరిష్కరించడంతోపాటు పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న కోదాడ నియోజకవర్గ కేంద్రంలో జరిగే వికలాంగులు, చేనేత పెన్షన్‌దారుల సన్నాహక సమావేశానికి మంద కృష్ణమాదిగ హాజరవుతారని ఎంఎస్పీ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని రామాపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంద కృష్ణమాదిగ సమావేశానికి వికలాంగులు, చేనేత పింఛన్‌దారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకుడు కర్ల విజయరావు, మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు, రమేష్, సీతమ్మ, రాధమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు వాయిదా

మునగాల: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం, శనివారం నిర్వహించాల్సిన మండల స్థాయి క్రీడా పోటీలను వాయిదా వేసినట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున క్రీడా మైదానాలు అనుకూలించకపోవడంతో ఈ క్రీడలు వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని పేర్కొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



దగ్ధమైన ఇంటిని పరిశీలిస్తున్న రాంబాబు

నడిగూడెం: షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన గురువారం నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామాపురం గ్రామానికి చెందిన వారణాసి సింహాద్రి పూరింట్లో నివాసముంటున్నాడు. గురువారం ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపించాయి. ఆ సయయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సకాలంలో కోదాడ నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం, వెండి పట్టీలు, రూ.75 వేల నగదు, ఇతర సామగ్రి కాలిబూడిదయ్యాయి. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంబాబు దగ్ధమైన ఇంటిని పరిశీలించారు.

ముందస్తు చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : భారీ వర్షాల వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ కోరారు. ఈ మేరకు గురువారం హుజూర్‌నగర్‌లో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకట శివ, కుక్కడపు వెంకటేశ్వర్లు, జనిగల శ్రీనివాస్, నర్సింగ్ నాగ సైదులు, మేకపోతుల వీర ప్రసాద్, బల్వంత్ సింగ్, జాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాడ వాడలా వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా వాట్సప్ ద్వారా 'సాక్షి' సెల్ఫీ ఫొటోలను ఆహ్వానించగా పలువురు పాఠకులు తమ ఫొటోలను పంపించారు.

– సాక్షి నెట్‌వర్క్



గరిడేపల్లి : కల్మలచెరువులో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ : గణేష్ పూజల్లో పాల్గొన్న మహిళలు



గరిడేపల్లి : సర్వారంలో వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న యువకులు



మఠంపల్లి : మట్టపల్లి ఆలయంలో వినాయకుడికి పూజలు చేస్తున్న ధర్మకర్తలు, భక్తులు



నేరేడుచర్ల : అంజలి స్కూల్‌లో మట్టి వినాయకుడికి పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు





అక్షయ, మనస్వి, హుజూర్‌నగర్



ఆకుల రజని, హుజూర్‌నగర్



గరిడేపల్లిలో..



హర్ష, బాంధవ్య, నేరేడుచర్ల



పిల్లుట్ల వీరస్వామి, హుజూర్ నగర్

పశువైద్యశాలలలో ఖనిజ లవణ మిశ్రమం పంపిణీ

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు

కోదాడరూరల్ : అన్ని పశువైద్యశాలలో ఇక నుంచి తక్కువ ధరకే పశుపోషకులకు ఖనిజ మిశ్రమ లవణాన్ని అందజేయనున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలను తనిఖీ చేసి అక్కడ ఉన్న ఖనిజ మిశ్రమ లవణాన్ని పరిశీలించి మాట్లాడారు. కోదాడ పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య పశు ఔషధ బ్యాంకు ఏర్పాటు చేసిన దాని ద్వారా పశుపోషకులకు రివాల్వింగ్ ఫండ్ ద్వారా కేజీ రూ. 350 ఉండే ఖనిజ మిశ్రమాన్ని రూ.50లకే అందజేస్తున్నారు. ఈ విధానాన్ని తెలుసుకున్న కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ జిల్లాలోని అన్ని పశువైద్యశాలలో ఈ మిశ్రమాన్ని అందజేసేందుకు రూ.5లక్షల నిధులను మంజూరు చేసినట్లు అయన తెలిపారు. ఈ మిశ్రమాన్ని పశువులకు ఇవ్వడం ద్వారా వాటిలో సకాలంలో సూడికి రావడం, పాలదిగుబడి పెరగడం, పశువులు ఆరోగ్యంగా ఉండి పాడి పశుపోషకులు లాభసాటిలో పయనిస్తున్నారన్నారు. అదే విధంగా కోదాడ పశు ఔషదబ్యాంకుకు రూ.4వేల విలువ చేసే పలు రకాల మందులను జిల్లా పశు వైద్యాధికారి విరాళంగా అందజేశారు. నియోజకవర్గానికి కేటాయించిన సంచార పశువైద్యశాల పని తీరును పరిశీలించారు. అంబులెన్స్‌లో మందులు లేని విషయాన్ని గుర్తించి వాటి నిర్వాహణకు నెలకు రూ.1.80లక్షలను కేటాయిస్తుంటే యాజ మాన్యం మందులు ఎందుకు సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే మందులను ఏర్పాటు చేసుకొని వర్షాలు వస్తున్న నేపథ్యంలో పాడి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, సిబ్బంది ఉన్నారు.



సంచార పశువైద్యశాల అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా పశువైద్యాధికారి

విద్యుత్ పోరాట అమరులకు నివాళులు

హుజూర్‌నగర్ : విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, పట్టణ కార్యదర్శి పల్లెవెంకటరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విద్యుత్ పోరాట అమరవీరుల 25వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం దుగ్గి బ్రహ్మం,వెంకన్న, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ పోరాట అమరులకు గురువారం నేరేడుచర్లలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ధనుంజయనాయుడు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు నాయకులు నగేష్, చక్రవర్తి పాల్గొన్నారు.

మునగాల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమిస్తూ బషీర్‌బాగ్ పోలీసుల కాల్పుల్లో చనిపోయిన అమరులకు గురువారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడారు. విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ప్రజలతో అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే అప్పటి టీడీపీ ప్రభుత్వం జరిపిన పోలీస్ కాల్పుల్లో ముగ్గురు చనిపోయారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, పార్టీ మండల నాయకులు చందా చంద్రయ్య, బొల్ల కృష్ణారెడ్డి, డి.స్టాలిన్‌రెడ్డి, శాఖ కార్యదర్శులు గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకన్న, అనసూయ పాల్గొన్నారు.

జాబితాలో అవకతవకలపై ఎంపీడీఓకు ఫిర్యాదు

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రదర్శించిన ఓటరు జాబితాలో అవతవకలు జరిగాయని, బాధ్యులపై చర్యలు తీసుకుని ఓటరు జాబితాను సరిచేయాలని కోరుతూ గ్రామ మాజీ సర్పంచ్ బారెడ్డి సీతారామిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కోలాహలం క్రిష్ణంరాజులు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తయారు చేయాల్సిన ఓటరు జాబితాను స్థానిక పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారంగా ఒక వార్డులో ఉన్న ఓటర్లను అదే వార్డులో కాకుండా మరో వార్డు నమోదు చేయడం, కుటుంబ సభ్యులను వేరు చేయడం, ముఖ్యంగా భార్యాభర్తలను కూడా విడదీసి వేరొక వార్డులో వేశారని తెలిపారు. ఈవిషయమై కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే విచారణ జరిపి ఓటరు జాబితా నిబంధనల ప్రకారం చేయడంతో బాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎస్‌ఈఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాట మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పుట్టూరి సత్యనారాయణ రెడ్డి, ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి, పీడీ యాదగిరి తెలిపారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శుక్రవారం అండర్–14, 17 బాలబాలికల జట్లు, 30న కబడ్డీ, వాలీబాల్, ఖోఖోల పోటీల్లో బాలబాలికల జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సహకారంతో పాటు పాఠశాలల పీడీలు ఏసుపాదం, అశోక్, శ్రీనివాస్, దిద్దకుంట్ల విజయ్‌కుమార్‌లు, పీఈటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జూదరుల అరెస్ట్

మునగాల: మునగాల మండలం తాడువాయి గ్రామంలో గురువారం సాయంత్రం పేకాట ఆడుతున్న వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాడువాయి గ్రామానికి చెందిన కోట ప్రవీణ్ ఇంట్లో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ బి. ప్రవీణ్‌కుమార్ తన సిబ్బందితో కలసి గ్రామానికి చేరుకొని నలుగురిని అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కోట వెంకన్న, జిల్లేపల్లి నరేష్, కోట వెంకన్న, కోట అలీబాబు ఉన్నారు. వారి నుంచి రూ.15,230 నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన

మేళ్లచెరువు : మండలంలోని 16గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డుల వారీగా ఓటరు ముసాయిదా జాబితాను గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీల్లోని వార్డుల వారిగా జాబితా పోలింగ్ కేంద్రాల వంటి వివరాలు ప్రదర్శించినట్లు తెలిపారు. కాగా ఎవరైనా తమ పేరు లేకపోవడం మార్పులు, చేర్పులు వంటివి చేయాలనుకునే వారు ఈ నెల 30 వరకు పంచాయతీ కార్యదర్శులకు రాతపూర్వకంగా వినతిపత్రం అందజేయాలన్నారు. తిరిగి తుది జాబితా సెప్టెంబరు 2న ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

వార్డుల వారీగా ఓటరు జాబితా..

లకవీడు : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండలంలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను పంచాయతీరాజ్‌శాఖ అధికారులు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మి, అధికారులు ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. తాజా ఓటర్ల జాబితా ప్రకారం మండలంలో మొత్తం 21,468 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో పురుషులు 10,358 కాగా, మహిళా ఓటర్లు 11,110 మంది ఉన్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరయ్య, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రదర్శన

మునగాల : మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నోటీసు బోర్డులపై ఓటరు లిస్టును ప్రదర్శించినట్లు ఎంపీడీఓ కె.రమేష్‌దీన్‌దయాళ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఓటరు లిస్టును ప్రదర్శించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30లోగా ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మేళ్లచెరువులో ఓటరు జాబితా ప్రదర్శిస్తున్న అధికారులు

చిలుకూరు : మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాను గురువారం ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా 59 పోలింగ్ కేంద్రాలలో 32వేల మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మోతె : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వార్డుల వారీగా ఓటరు జాబితాను గురువారం మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్ మోతె గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు.

అన్ని గ్రామాలలో..

నడిగూడెం : గ్రామ పంచాయతీ ఎన్నిల నేపథ్యంలో గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయాలలో తెలియజేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలోని గోవిందపురంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గోవిందపురానికి చెందిన పలువురు గురువారం ఆర్డీఓ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ లోపాలను సరిచేయించి కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించేలా తగిన చర్యలు తీసుకోవాని వారు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాము, రాజేష్, పాపారావు క్రాంతికుమార్, ఉన్నారు.

విద్యార్థులు విద్యలో ముందుండాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు విద్యలో ముందుండాలని ఆయుష్ యోగా మార్గదర్శి బి రామలింగారెడ్డి అన్నారు. గురువారం వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అమరవరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం అభ్యసన పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలను పెంచుకొని విద్యపై పట్టు సాధించాలని చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోవర్ధన్, ఎఫ్ఆర్ఓ ఆనంద్ రెడ్డి, డీవైఎఫ్ఆర్ఓ మహేష్, ఉపాధ్యాయులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

చదువు.. మనిషి స్థితిగతులను మారుస్తుంది

మఠంపల్లి : మనిషి స్థితిగతులను మార్చే ఏకైక ఆయుధం చదువు అని హుజూర్‌నగర్ సీఐ గజ్జె చరమందరాజు అన్నారు. బుధవారం రాత్రి మఠంపల్లి మండలంలోని గుర్రంబోడుతండాలో సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి, నరసింహ ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం పోలీసు ప్రజా భరోసాను మఠంపల్లి పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరమందరాజు మాట్లాడారు. గిరిజనులు చదువుపై ఎక్కువగా దృష్టిసారించాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రుల నుంచి వచ్చే ఆస్తి, సంపద ఉన్నతంగా చదివించడమేనన్నారు. ఎవరైనా మైనర్ బాలికలపై అఘాయిత్యాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మొబైల్‌ఫోన్లతో నిర్వహించే అనర్థాలు, బాలకార్మిక చట్టాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించిన దగ్గర నుంచి నిమజ్జనం వరకు కూడా ప్రతి కార్యక్రమం బాధ్యతతో ఆర్గనైజింగ్ కమిటీలు శ్రద్ధ కనబర్చాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా మఠంపల్లి మండల పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎస్ఐ పి.బాబు, పోలీసులు లింగరాజు, శ్రీను నాయక్, క్రిష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

బహుదొడ్డి స్వరాజ్యం జీవితం నేటితరానికి ఆదర్శం


మునగాల : మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సర్పంచ్ బహుదొడ్డి రామారావు సతీమణి బహుదొడ్డి స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఎం జిల్లా నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన స్వరాజ్యం సంస్మరణ సభను గురువారం కొక్కిరేణిలో సీపీఎం ఆధ్వర్యంలో గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడారు. కొక్కిరేణితో పాటు పరిసర గ్రామాల్లో సీపీఎం అభివృద్ధిలో స్వరాజ్యం క్రియాశీలకపాత్ర పోషించిందని తెలిపారు. ఈ సంస్మరణ సభలో సీపీఎం జిల్లా నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, వట్టెపు సైదులు, మిట్టగణుపుల ముత్యాలు, న్యూడెమోక్రసీ కోదాడ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, సీపీఎం మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, మేదరమెట్ల పుల్లయ్య చౌదరి, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, డీఐఎఫ్ఐ జిల్లా నాయకుడు వట్టెపు చిన సైదులు, మహిళా సంఘం నాయకులు పాలపాటి ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న రాములు

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

కోదాడరూరల్: జీవితంపై విరక్తితో ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కోదాడ మండలం రెడ్లకుంటలో బుధవారం జరిగింది. కోదాడ రూరల్ పోలీసులు తెలపిన వివరాల ప్రకారం.. రెడ్లకుంట గ్రామానికి చెందిన చిరుతనగండ్ల రాజేష్(21)ను అతడి తల్లి చిన్నతనంలోనే వదిలేసి వెళ్లడంతో అమ్మమ్మ వద్ద ఉంటూ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ జులాయిగా తిరుగుతున్నాడు. ఒంటరిగా ఉంటూ నిత్యం ఫోన్‌తో గడపుతూ జీవితంపై విరక్తి చెంది బుధవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి చిన్న కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



రాజేష్ (ఫైల్)

గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్ట్

అనంతగిరి: గంజాయి క్రయవిక్రయాలు చేస్తున్న నలుగురు వ్యక్తులను అనంతగిరి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండల పరిధిలోని మొగలాయికోట గ్రామ శివారులో గురువారం గంజాయి క్రయవిక్రమాలు జరుగుతున్నట్లు వచ్చిన విశ్వనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి కాపుగల్లు గ్రామానికి చెందిన షేక్ అలీమ్, మకోతు సాయికృష్ణ, మక్కా భాస్కర్, మొగలాయికోట గ్రామానికి చెందిన సోమ సాయి అలియాస్ సాయికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా మేళ్లచెరువు గ్రామానికి చెందిన సాయిచరణ్ ఆదేశాల మేరకు గంజాయి క్రయవిక్రయాలు జరిపినట్లు తెలిపారు. ఈ మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఓర్సు సాయిచరణ్, అతడి స్నేహితుడు సోమ హర్షవర్ధన్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి 200 గ్రాముల గంజాయి, రూ.2వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

చివ్వెంల : పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం చివ్వెంల మండలం ఐలాపురం, అంగోత్ తండా, గుర్ర తండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, ఎలిమినేటి అభినయ్, వెన్న మధుకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, సామా బాలిరెడ్డి, మాజీ సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీనివాస్, బోయినపల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

కనకాచారి ఆశయ సాధనకు కృషి చేయాలి

హుజూర్‌నగర్ : దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పీడీఎం) పార్టీ వ్యవస్థాపక సభ్యుడు కనకాచారి ఆశయ సాధనకు ప్రజలు సంఘటితమై పోరాడాలని, అందుకోసం కమ్యూనిస్టులు కలిసి రావాలని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మొగిలిచర్ల అంజయ్య అన్నారు. గురువారం కనకచారి 20వ వర్ధంతి సందర్భంగా హుజూర్‌నగర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు, పీడీఎం జిల్లా కమిటీ సభ్యులు చిలువేరు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నాయకులు రమేష్, మామిడి రాము, చలిగంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం హుండీ లెక్కింపు

మేళ్లచెరువు : మండలకేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయం హుండీని లెక్కించగా రూ.3,24,880 ఆదాయం వచ్చినట్లు దేవాలయ ఈఓ శంభిరెడ్డి తెలిపారు. ఆరు నెలల కు గాను హుండీ లెక్కించినట్లు తెలిపారు. అదే విధంగా దేవాలయంలో లడ్డూ, పులిహోర అమ్ముకొనుటకు గాను 1,08,000, పండ్లు, పూలు పూజా సామగ్రి విక్రయించేందుకు రూ. 2,10,000 మొత్త కలుపుకొని రూ.6,42,880 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ దేవాదాయశాఖ డివిజన్ పరిశీలకులు సంతోష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మ, తదితరులు పాల్గొన్నారు.